జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

గురువారం | 11-12-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 534 పేజీలు: 4 వెల : రూ.7

# రిమ్స్‌లో ఔట్‌సోర్సింగ్ పోస్టుల నియామకం.. రద్దు?

* 41 ఉద్యోగాలకు సెప్టెంబర్‌లో నోటిఫికేషన్
* దరఖాస్తు చేసుకున్న రెండు వేల మంది
* నాయకులు, అధికారుల మధ్య సమన్వయ లోపం
* మెరిట్‌జాబితా విడుదలలో గందరగోళం
* నిలిచిన నియామక ప్రక్రియ
* ఫీజుల సొమ్ముపై మౌనం
* ఉద్యోగాల పేరుతో.. నిరుద్యోగులను ముంచేశారంటున్న దరఖాస్తుదారులు
* అధికారులు, నాయకుల తీరుపై విమర్శలు


రిమ్స్‌లో .. ఉద్యోగాల జాతర

-41 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్
-అక్టోబరు 1లోగా దరఖాస్తు చేసుకోండి
- నిరుద్యోగులకు సువర్ణావకాశం

శ్రీకాకుళం, సెప్టెంబరు22( వార్త): జిల్లా నిరుద్యోగులకు శుభవార్త. శ్రీకాకుళం రాజీవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్), గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో ఖాళీగా ఉన్న 41 పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. ఈ మేరకు వైద్య విద్యా శాఖ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ విడుదలైంది.

ఎన్ని ఖాళీలు?
గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, శ్రీకాకుళం-4 పోస్టులు .. అటెండర్, బుక్ బేరర్, ల్యాబ్ అటెండెంట్, అసిస్టెంట్ లైబ్రేరియన్)
గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్-37 పోస్టులు.. ఈసీజీ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, కార్పెంటర్, నర్సింగ్ ఆర్డర్లీ, థియేటర్ అసిస్టెంట్, డ్రైవర్, ఆఫీస్ అటెండెంట్, డ్రెసర్, స్ట్రెచర్ బేరర్, వెహికల్ క్లీనర్ తదితర విభాగాల్లో)

వేతనం
నెలకు రూ. 15,000 నుంచి రూ.27,000 వరకు పోస్టుల వారీగా చెల్లించనున్నారు.

అర్హతలు..
కనీసం 10వ తరగతి విద్యార్హత నుంచి డిప్లొమా, డిగ్రీ అర్హతలతో కూడిన కోర్సులు. (ఉద్యోగాన్ని బట్టి వేర్వేరు అర్హతలు)
వయో పరిమితి: కనీసం 18 ఏళ్లు- గరిష్ఠం 42 ఏళ్లు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 ఏళ్ల వయో సడ లింపు. వికలాంగులకు 10 ఏళ్ల రాయితీ వర్తిస్తుంది.
ఫీజు: సాధారణ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.300. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు రూ.100.

షెడ్యూల్ ప్రక్రియ ఇలా ..
దరఖాస్తుల అందుబాటు: ఈ నెల 23 (ఉదయం 10.30 గంటల నుంచి వెబ్‌సైట్ https://srikakulam.ap.gov.in ద్వారా
దరఖాస్తుల సమర్పణ గడువు: అక్టోబరు 1 సాయంత్రం 5 గంటలలోగా
మెరిట్ జాబితా విడుదల: అక్టోబరు 9
ఫిర్యాదుల స్వీకరణ: అక్టోబరు 10 - 11
తుది జాబితా : అక్టోబరు 15
సర్టిఫికెట్ ధ్రువీకరణ, నియామక ఉత్తర్వుల జారీ: అక్టోబర్ 17
ఈ నియామక ప్రక్రియ మొత్తం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలోని జిల్లా సెలక్షన్ కమిటీ పర్యవేక్ష ణలో జరగనుంది. "చివరి నిమిషం వరకూ వేచి చూడకుండా వీలైనంత తొందరగా దరఖాస్తులు సమర్పించాలని, సమర్పణ తర్వాత అంగీకార రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని అధికా రులు సూచించారు. దళారుల మాటలు నమ్మవద్దని, ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు.


శ్రీకాకుళం, డిసెంబర్ 10 (వార్త): జిల్లా నిరుద్యోగ యువతకు ఆశలు రేకెత్తించిన శ్రీకాకుళం రాజీవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లోని 41 ఔట్‌సోర్సింగ్ పోస్టుల నియామక ప్రక్రియ రద్దయినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది అత్యంత కీలకమైన ఉద్యోగావకాశంగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, మెరిట్ జాబితా విడుదల దగ్గర కొందరు అధికారులు, నాయకుల తాత్సారం, జోక్యం కారణంగా ఈ మొత్తం వ్యవహారం గందరగోళంలో పడింది. రెండు నెలలకు పైగా ఉద్యోగం వస్తుందనే ఆశతో ఎదురుచూసిన వేలాది మంది యువతకు చివరికి నిరాశే మిగిలింది. జిల్లా కలెక్టర్‌ను ఈ పోస్టుల విషయమై కొందరు యువత సంప్రదించినప్పుడు నోటిఫికేషన్ రద్దు అయినట్లు తెలియడంతో నిరుద్యోగుల ఆవేదన అంతు లేకుండా పోయింది. రిమ్స్ నోటిఫికేషన్‌కు స్పందించి, సుమారు 2 వేల మందికి పైగా అభ్యర్థులు ఆశతో దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో బీసీ అభ్యర్థులు రూ.300, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు రూ. 100 చొప్పున ఫీజులు చెల్లించారు. ఈ దరఖాస్తుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.3 లక్షలకు పైగా సొమ్ము చేరింది. అధికారులు ప్రొవిజనల్ లిస్ట్‌ను విడుదల చేసిన తర్వాత, తుది మెరిట్ లిస్ట్ ప్రకటించడంలో ఇద్దరు, ముగ్గురు కీలక అధికారుల నుంచి అడ్డంకులు, అనవసర జాప్యం ఎదురైనట్లు సమాచారం. నిరుద్యోగుల ఆవేదనను పట్టించుకోకుండా, తుది జాబితాను నిలిపివేయడంతో నియామక ప్రక్రియ ఉద్దేశపూర్వకంగానే నిలిచిపోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పారదర్శకంగా కృషి చేస్తున్నామని ప్రకటిస్తుంటే, జిల్లా స్థాయిలో కొందరు అధికారుల అనాలోచిత నిర్ణయాలు, పరోక్ష జోక్యం కారణంగా వేలాది మంది యువత జీవితాలు ప్రశ్నార్థకమయ్యాయి. ప్రక్రియను సకాలంలో పూర్తి చేయకుండా, తుది జాబితా విడుదలకు ముందు నోటిఫికేషన్ రద్దుకు దారి తీయడం జిల్లా పరిపాలనలో లోపాలను స్పష్టంగా ఎత్తి చూపుతోంది. ఈ ప్రక్రియ రద్దుపై జిల్లా సెలక్షన్ కమిటీ లేదా రిమ్స్ అధికారులు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోంది. జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ వ్యవహారంపై దృష్టి సారించి, ఆరోగ్య శాఖకు సంబంధించిన ఈ ఉద్యోగాల నియామకాలపై పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలి. అసలు రద్దుకు దారితీసిన పరిస్థితులు ఏంటి? లక్షలాది రూపాయల ఫీజు సొమ్మును ఏం చేయనున్నారు? అని ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా, పారదర్శకంగా ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసి, అడ్డు తగులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా యువత డిమాండ్ చేస్తోంది.

| S.No | Details | Dates |
|---|---|---|
| 1 | Notification in the website | 23.09.2025 |
| 2 | Last date of receipt of applications (Except Public Holidays) | 01.10.2025 at 5:00 PM |
| 3 | Scrutiny | From 03.10.2025 to 08.10.2025 |
| 4 | Publication of the provisional merit list | 09.10.2025 |
| 5 | Receipt of grievances | From 10.10.2025 to 11.10.2025 |
| 6 | Publication of final merit list and Selection List | 15.10.2025 (Subject to condition after approval of District Collector) |
| 7 | Verification of original certificate and issue of appointment orders | 17.10.2025 |




# తాళం వేసిన ఇళ్లే.. టార్గెట్

* ఈనెల 1న బూర్జలో చోరీ * నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు * వారి నుంచి బంగారం, నగదు స్వాధీనం * వివరాలు వెల్లడించిన డీఎస్పీ వివేకానంద

శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 10 (వార్త): జల్సాల కోసం చోరీలు చేస్తారు.. ముందుగా రెక్కీ వేస్తారు.. తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చేసుకుంటారు. రాత్రయితే ఆ ఇంటి తాళం పగులగొట్టి దొరికినకాడికి దోచుకుపోతారు.. ఈనెల 1న బూర్జలో చెన్నూరు రమేష్ ఇంట్లో చోరీకి పాల్పడిన దొంగలను పోలీసులు ఎట్టకేలకు పట్టుకుని కటకటాల్లోకి నెట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద మీడియాకు బుధవారం తన కార్యాలయంలో వెల్లడించారు. విశాఖపట్నం జిల్లా గాజువాకకు చెందిన ఉండ్ర నాగరాజు, బూర్జకు చెందిన మాటూరు శ్రీను, గాజువాకకు చెందిన చాపల ఆనంద్, ఉండ్రు నాగరాజు, మద్దిల చంటిబాబు, శుభం మిశ్రాలతో కలిసి ఈనెల 1న బూర్జలో రమేష్ ఇంటి తాళాన్ని గునపంతో పగులగొట్టారు. ఇంట్లోకి చొరబడి బంగారం, వెండి వస్తువులు, నగదు కాజేశారు. వీరంతా పాతనేరస్థులేనన్నారు. వీరందరిపై లు కేసులు ఉన్నాయన్నారు. బాధితుడు చెన్నూరు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమదాలవలస సీఐ సత్యనారాయణ, బూర్జ ఎస్సై ఎం.ప్రవల్లిక ప్రత్యేక బృందాలతో పలు ప్రాంతాల్లో క్లూస్ టీం సాయంతో గాలించి చివరికి పట్టుకున్నారు. వీరిని అరెస్టు చేసి సుమారు రూ.27.30 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.1.41 లక్షల విలువైన వెండి వస్తువులు, రూ.83,700 నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరు పాతపట్నం, మెళియాపుట్టి, పొందూరు, బూర్జలో గొలుసు చోరీలకు పాల్పడినట్టు విచారణలో తేలిందని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును ఛేదించిన పొందూరు ఎస్సై బాలరాజు, కానిస్టేబుళ్లు రాజు, రాధాకృష్ణ, రామకృష్ణ, రమేష్‌కుమార్, సురేష్, దేవీప్రసన్నలను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అభినందించారు.



# 15 నుంచి 29 వరకూ.. అభ్యుదయ సైకిల్ యాత్ర

* అన్ని విభాగాల సమన్వయంతో విజయవంతం చేద్దాం
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
* వివిధ శాఖల అధికారులతో సమీక్ష

శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 10 (వార్త): శ్రీకాకుళం జిల్లాలో ఈనెల 15 నుంచి 29 వరకూ శ్రీకాకుళం నుండి ఇచ్ఛాపురం వరకు సాగే అభ్యుదయం సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. పోలీసు శాఖతో పాటు, రెవెన్యూ, విద్యా , మెడికల్ హెల్త్, ఉమెన్ అండ్ చైల్డ్ లైన్, స్వచ్ఛంద సేవా సంస్థలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని సంబధిత అధికారులను ఎస్పీ సూచించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధ్యక్షతన అభ్యుదయం సైకిల్ యాత్ర నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యాశాఖ యువతలో అవగాహన కల్పించేందుకు విద్యార్థులను సైకిల్ యాత్రలో భాగస్వామ్యం చేయాలన్నారు. యాత్రలో పాల్గొనబోయే విద్యార్థుల జాబితాను అందజేయాలన్నారు. సైకిల్ యాత్ర అనంతరం శ్రీకాకుళం పట్టణం తోపాటు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సమావేశాలు నిర్వహించి మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ యాత్రలో ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. ఈ యాత్ర సందర్భంగా వైద్యసదుపాయాలు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచేలా వైద్యఆరోగ్యశాఖ చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావాలు, నిర్మూలన లక్ష్యంగా జరుగుతున్న సైకిల్ యాత్ర ప్రధాన అంశాన్ని ప్రజలకు చేరవేయడానికి పోస్టర్లు, అవగాహన ఈవెంట్లు రూపొందించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972, పోలీసు అత్యవసర నెంబర్ 112 ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సూచించారు. అన్ని శాఖల నుంచి, అలాగే సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్‌ల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కార్యాచరణ చేపడతామన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో కె.అనిత, శ్రీకాకుళం ఆర్డీఓ సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, విద్యాశాఖ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు, పలువురు సీఐలు పాల్గొన్నారు.



## క్రైం వార్తలు

### ఉపాధ్యాయుడిపై గ్రామస్థుల ఆగ్రహం

* విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపణలు * విచారణ చేపట్టిన డిప్యూటీ డీఈవో * పోలీసుల అదుపులో ఉపాధ్యాయుడు



శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 10 (వార్త): రణస్థలం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని పట్ల ఓ ఉపాధ్యాయుడు అసభ్య కరంగా ప్రవర్తించాడంటూ బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడిని నిర్బంధించారు. ఈ విషయాన్ని పాఠశాల హెచ్ఎం జేఆర్‌పురం పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ చిరంజీవి హుటాహుటిన సిబ్బందితో అక్కడికి వచ్చి విద్యార్థుల తల్లి దండ్రులను సముదాయించారు. ఉపాధ్యాయుడిని పోలీస్‌స్టేషన్‌కు తర లించారు. డిప్యూటీ డీఈవో విజయకుమారి ఈ ఘటనపై విచారణ చేప ట్టారు. విద్యార్థులతో పాటు బాధిత విద్యార్థినితో మాట్లాడి వివరాలు సేకరించారు.

### పీఆర్ వైన్ షాప్ సీజ్

శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 10 (వార్త): సరుబుజ్జిలి మండల కేంద్రంలోని పీఆర్ వైన్ షాపును బుధవారం ఆమదాలవలస ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులు సీజ్ చేశారు. గత నెల 28న ఎక్సైజ్ అధికారులు ఈ వైన్ షాపును తనిఖీ చేయగా కల్తీ మద్యం పట్టుబడడం, ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే సీజ్ చేసిన షాపును నిర్వాహకులు తెరిచి మద్యం విక్రయాలు చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఆమదాలవలస ఎక్సైజ్ ఎస్ఐ కుమార్ బుధవారం మళ్లీ పీఆర్ వైన్ షాపు వద్దకు చేరుకొని తనిఖీలు చేసి, ఆ తర్వాత సీజ్ చేశారు. ప్రస్తుతం షాపును తాత్కాలికంగా సీజ్ చేశామని, ప్రభుత్వ నిబంధనల మేరకు అపరాధ రుసుం చెల్లించిన తర్వాత తిరిగి షాపును తెరుచుకోవచ్చునని ఎస్ఐ తెలిపారు.



## మానవ హక్కులకు భంగం వాటిల్లితే చర్యలు

**ఇచ్ఛాపురం, డిసెంబరు 10(వార్త):** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ నేషనల్ ఫెడరేషన్ కౌన్సిల్ నియోజకవర్గ ప్రెసిడెంట్ డి. కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాల లో జరిగింది.

ఈ సందర్భంగా డి.కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ డిసెంబరు 10న ఐక్యరాజ్య సమితి విశ్వమానవ హక్కుల ప్రకటన చేసింది. అందువల్ల డిసెంబరు 10 న అంతర్జాతీయ మానవహక్కుల దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకొంటారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి కే. అప్పారావు . అలాగే ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఇచ్ఛాపురం బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ బాబులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్వర్ణ భారతి డిగ్రీ కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మానవ హక్కుల కార్యదర్శి రాంబాబు ఎడ్యుకేషనల్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ అసిస్టెంట్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కె. సి.పూరి జూనియర్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ సంతోష్, ఆదిత్య కాలేజ్ ప్రిన్సిపాల్ రమణ, కామేష్, శేఖర్ ఆదిత్య డిగ్రీ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సీఐ రామకృష్ణని కలిసిన కూటమి నేతలు



**పలాస, డిసెంబరు 10 (వార్త):** బదిలీపై వచ్చిన సిఐ రామకృష్ణకి టిడిపి నేతలు హనుమంతు మురళీమోహన్ దొర, డాక్టర్ వీరఘట్ట వెంకట్రావు, హనుమంతు అనిల్, జోగారావు, యోగి తదితరులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంసులు తెలియ జేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు హనుమంతు మురళీమోహన్ దొర మాట్లాడుతూ పలాస కాశీబుగ్గలో రోడ్ల విస్తరణ జరిగినప్పటికీ ఔటర్ రింగు రోడ్డు లేకపోవడం వలన పలాస కాశీబుగ్గ కేటీ రోడ్ మీద ట్రాఫిక్ సమస్య బారం అధికంగా పడుతుందని అన్నారు. దీనిని నియత్రయించేందుకు పలాస కాశీబుగ్గ కేటీ రోడ్ కు ప్రత్యామ్నాయగా మరో ఔటర్ రింగ్ రోడ్డు ఎర్పాటు చేయవలసిన అవస్యగత ఎంతైన ఉందని, పలాస కాశీబుగ్గ ఆర్టిసి కాంప్లెక్స్ వద్ద నాలుగు రోడ్ల కూడలిగా ఉన్నటువంటి ప్రాంతములో ఇటువంటి స్పీడ్ బ్రేకర్స్ గాని,నిబంధత సైడ్ వాల్స్ గాని, లేకపోవడంతో ఇక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని కూటమి సభ్యులు సీఐ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సంబంధిత మునిపల్ రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖ అధికారుల ఈ సమస్యను పరిష్కరించాలని కూటమి నాయకులు కోరారు.

## నేడు సోంపేటలో శారదా మాత జయంతి



**సోంపేట, డిసెంబరు 10 (వార్త):** సోంపేట పట్టణం శ్రీశైలం వీధిలో గల శ్రీ రామకృష్ణ ప్రార్థన మందిరంలో గురువారం దివ్య జనని శ్రీ శారదా మాత జన్మదిన వేడుకలు రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యదర్శి గరుడాచలం శంకర్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ శారదా మాత వివేకానంద ల అష్టోత్తర శతనామావళి, సౌందర్య లహరి, లలితా సహస్ర నామాలు ఆధ్యాత్మిక ప్రసంగాలు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్మీ జవాన్ 'శేఖర్' ఔదార్యం



**మందస, డిసెంబరు 10(వార్త):** దేశ భద్రతలోనే కాదు.. దేశ సేవలో కూడా ముందున్ననంటూ ఓ భారత జవాను ముందుకు వచ్చారు. కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న ఓ మహిళకు రక్తదానం చేసి, ఆదుకున్నారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన లొహరిబంద గ్రామానికి చెందిన పందిరి లక్ష్మి అనే మహిళ కిడ్నీవ్యాధితో బాధపడుతోంది. ఆమెకు అత్యవసర పరిస్థితిలో ఏ పాజిటివ్ బ్లడ్ కావలసి వచ్చింది. అదే గ్రామానికి చెందిన దుబ్బ శేఖర్ ఆర్మీ జవాన్ గా పనిచేస్తూ, సెలవులపై ఇంటికి వచ్చారు. లక్ష్మి రక్తం అవసరమని తెలియడంతో శేఖర్ రక్తదానానికి ముందుకు వచ్చారు. శేఖర్ రక్తదానం చేయడంతో లక్ష్మికి ఆపద తప్పింది. దీంతో లక్ష్మి సోదరుడైన గౌరకల పాపారావు, ఆయన కుటుంబసభ్యులు శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచినీరు ఇప్పించండి మహాప్రభో



**మందస, డిసెంబరు 10(వార్త):** తాగడానికి మంచి నీరు లేదు.. వేసవికాలం రాకముందే మంచినీటికి ఇబ్బంది పడుతున్నామని, మంచినీరు ఇప్పించండి మహాప్రభో అంటూ మందస మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన కోమటివీధి ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు సచివాలయం కార్యదర్శి లక్ష్మణరెడ్డికి ఒక వినతిపత్రం అందజేశారు. తాగునీటి సరఫరా విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ.. ఫలితం మాత్రం శూన్యంగా మారిందన్నారు. తక్షణమే స్పందించి, మంచినీరు ఇప్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకుడు కొంచాడ సురేష్ కుమార్, త్రివేణి, జయలక్ష్మి, మీనా, జయ, సంధ్య, లక్ష్మి, పావని, వాణి, మంజువాణి, పుష్పలత తదితరులు ఉన్నారు.

## పోలీస్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన



**నరసన్నపేట, డిసెంబరు 10(వార్త):** నరసన్నపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించేందుకు బుధవారం శక్తి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని హెచ్సీ గిరిధర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్సీ గిరిధర్ మాట్లాడుతూ, పోలీస్ సేవలను సులభంగా పొందేందుకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అన్ని రకాల పోలీస్ సేవలకు యాప్‌లో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నంబర్లు ప్రజలకు దోహద పడతాయని, ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పోక్సో చట్టం, సైబర్ నేరాలు, ట్రాఫిక్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహనతోనే నేరాలను నివారించవచ్చని, సమస్యలు ఎదురైనప్పుడు పోలీస్ సహకారం వెంటనే పొందాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పద్మ

**ఇచ్ఛాపురం, డిసెంబరు 10(వార్త):** బీజేపీ అర్బన్ అధ్యక్షులు సాలిన ఢిల్లీ రావు ఇంట్లో జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు పైడి సింధూర రాక సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సాలిన పద్మ ను ఇచ్ఛాపురం అర్బన్ మహిళ మోర్చా అధ్యక్షురాలు గా ఎన్నుకోబడ్డారు, ఈ సమావేశానికి బీజేపీ జిల్లా కోశాధికారి వి కృష్ణ ప్రసాద్, బీజేపీ కార్యవర్గ సభ్యురాలు నీలవేణి, బీజేపీ మహిళ సభ్యులు నీలవేణి, స్వప్న, గౌరీ తదితరులు పాల్గొన్నారు.



# ఐతం గ్రాండ్ సిల్వర్ జూబ్లీ లోగో ఆవిష్కరణ

**టెక్కలి, డిసెంబరు 10(వార్త):** టెక్కలి సమీపంలోని ఐతం ప్రతిష్టాత్మక గ్రాండ్ సిల్వర్ జూబ్లీ లోగో ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 25 ఏళ్ల ప్రత్యేక ప్రయాణాన్ని సూచించే ఈ లోగో ఆవిష్కరణ వేడుకలో కాలేజీ యాజమాన్యం, అధ్యాపక వర్గం, విద్యార్థులు, విశిష్ట అతిథులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింబయోసిస్ టెక్నాలజీస్ సీఈఓ ఓ.నరేష్ కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యాజమాన్యం తరపున ఆయనకు ఘన సత్కారం అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ స్థాపన నుంచి ఇప్పటి వరకూ ఐతం సాధించిన పురోగతి, ప్రతిభ, జాతీయ-అంతర్జాతీయ స్థాయి గుర్తింపు, విద్యా ప్రగతి, 25 సంవత్సరాల ప్రయాణంలో నమోదు చేసిన మైలురాళ్లపై ఒక విశేష ప్రజెంటేషన్ అందించారు. అత్యంత ఆసక్తికరంగా ఎదురు చూసిన సిల్వర్ జూబ్లీ లోగో గ్రాండ్ రివీల్ కౌంట్‌డౌన్‌తో ఘనంగా ఆవిష్కరించబడింది. ఈ లోగో సంస్థ గత 25 ఏళ్ల శ్రేయోభిలాష, విజయం, నిబద్ధత, భవిష్యత్ దిశను ప్రతిబింబించేలా రూపకల్పన చేయబడింది. ముఖ్య అతిథి ఓ.నరేష్‌కుమార్ తన ప్రసంగంలో ఐతం విద్యా ప్రమాణాలు, పరిశోధన-ఆవిష్కరణల ప్రోత్సాహం, విద్యార్థుల ప్రతిభాపాటవాలను ప్రశంసిస్తూ, రాబోయే 25 సంవత్సరాల్లో సంస్థ మరింత ఉన్నత శిఖరాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు క్లాసికల్, గ్రూప్ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. ఐతం సిల్వర్ జూబ్లీ సంవత్సరం ముఖ్య ఘట్టాల్లో భాగమైన ఈ లోగో ఆవిష్కరణ ప్రారంభ వేడుకను విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, డైరెక్టర్లు కె.మధుకుమార్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ కె.రవికుమార్, కోశాధికారి టి.నాగరాజు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వర రావు పాల్గొన్నారు.





# పలాస జిల్లా సాధిద్దాం.. కలిసి రండి

**-ప్రముఖుల మద్దతు కోరిన జేఏసీ బృందం**

**-సోంపేటలో వైద్యులు రాజేంద్రప్రసాద్, శివాజీ, కృష్ణమూర్తిలతో భేటీ**

**-కంచిలిలో మాజీ ఎమ్మెల్యే లల్లూని కలిసిన దువ్వాడ ద్వయం**



**పలాస/ సోంపేట, డిసెంబరు 10(వార్త):** ఎన్నో దశాబ్దాల నుంచి ఉద్దానం ప్రాంత ప్రజల ఆకాంక్ష ' పలాస జిల్లా' ఏర్పాటు చేయాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇటీవల ఏర్పాటైన పలాస జిల్లా సాధన జేఏసీ కమిటీ సోంపేట, కంచిలి, బారువ గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ , ప్రముఖ వైద్యులైన డాక్టర్ సంపతి రావు రాజేంద్రప్రసాద్, డాక్టర్ ప్రధాన శివాజీ, డాక్టర్ యారాడ కృష్ణమూర్తి లను పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్( బాబా) డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు బృందం మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పలాసను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించే వరకు కొనసాగించనున్న శాంతియుత ప్రజా ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ భాగస్వామ్యులువుతామని జేఏసీ కమిటీకి సోంపేట వైద్యులు మద్దతు ప్రకటించారు. తర్వాత కంచిలిలో నివాసముంటున్న ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్( లల్లు)ను మర్యాదపూర్వకంగా జేఏసీ కమిటీ కలవగా, వారిని సాదరంగా మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ఇచ్ఛాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తప్పకుండా పలాస జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమవుతుందని, ఇందుకు ఎంతమంది రాజకీయ కుట్రలు, కుయుక్తులు పన్నినా గాని, జిల్లా సాధించేవరకు పోరాట ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతానని నరేష్ కుమార్ అగర్వాల్ స్పష్టం చేశారు. సోంపేట మండలం బారువాలో ప్రముఖ పురహితులు, గ్రామ పెద్దలు భువనేశ్వర్ ప్రసాద్ పాణిగ్రాహికు మర్యాదపూర్వకంగా కలవగా తమ ప్రాంతమంతా ఎన్నో ఏళ్లుగా పలాసను జిల్లా కేంద్రంగా చూడరాలనుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తమ వంతుగా పోరాట ఉద్యమంలో సేవలు అందిస్తానని ఆయన జేఏసీ కమిటీకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తలాసు ప్రదీప్, రౌతు చిరంజీవి, నవీన్ పాణిగ్రహి, దీనబంధు తదితరులు పాల్గొన్నారు.



# పుస్తకాలది మన జీవితంలో ముఖ్యమైన పాత్ర



**మందస, డిసెంబరు 10(వార్త):** పుస్తకాలు మన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని యూటీఎఫ్ మందస ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు అన్నారు. మందస పట్టణంలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో, నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత రూపొందించబడిన యూటీఎఫ్ ఎస్ఎస్సీ మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు చేతుల మీదగా జరిగింది. పాఠశాలలో గల 130మంది విద్యార్థులకు సరిపడా టెస్ట్ పేపర్లను పాఠశాల పూర్వ విద్యార్థి ఎస్ఎస్సి 1987బ్యాచ్ కి చెందిన వ్యాపారవేత్త వడ్డి గోపాల్ ఆర్థిక సహకారంతో ప్రతీ విద్యార్థికి అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మందస ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు, కోశాధికారి సోమనాథ్ శిష్టు మాట్లాడుతూ యూటీఎఫ్ అంటే ఉద్యమాలు, పోరాటాలే కాదు సామాజిక స్పృహ కలిగి అకాడమిక్ సైడ్ నుండి ప్రతి సంవత్సరం నిష్ణాతులైన ఉపాధ్యాయులు చేత ముద్రించబడ్డ టెస్ట్ పేపర్లు 10వ తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతీ సబ్జెక్ట్ నుండి 75నుండి 80మార్కులు తెచ్చుకోవచ్చనన్నారు. వడ్డి గోపాల్ మాట్లాడుతూ తన ఇద్దరు పిల్లలు ఇదే పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని, నిష్పక్షపాతంగా కష్టపడే సీనియర్ ఉపాధ్యాయులు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని, రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ పూర్వపు జిల్లా కార్యదర్శి రాజాన పరమేశ్వర రావు, మండల పూర్వపు అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పాణిగ్రాహి, యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ పండి మల్లికార్జునరావు, సురేష్ చంద్రపండ, పితంబరంమాలి, డి.సత్యనారాయణ, సీఐటీయు కార్యదర్శి దిలీప్, పాఠశాల ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొని దాత వడ్డీ గోపాల్ కు అభినందనలు తెలిపారు.

# పూర్తిస్థాయి అవగాహనతోనే ఆర్థికాభివృద్ధి





**ఓమందస, డిసెంబరు 10(వార్త):** మహిళా సంఘాలలో రుణం పొంది ఎంటర్ప్రైనర్ యాక్టివిటీ చేసే ముందుగానే చేపట్టబోయే కార్యక్రమం కోసం పూర్తిస్థాయి అవగాహన ఉంటేనే ఆ వ్యాపారంలో ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని వెలుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ యాభాజి రమణమ్మ అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏ విధమైన ప్రాసెసింగ్, డాక్యుమెంటేషన్,ఇన్స్పెక్షన్, చార్జీలు లేకుండా పంచ సూత్రాలు పాటిస్తున్న సంఘ సభ్యురాలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు కేవలం 92 పైసలు వడ్డీ తోనే సంఘానికి ఎనిమిది లక్షల రూపాయలు వరకు ఇస్తున్న స్త్రీనిధి రుణాలను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఒకే పంట పండిస్తున్న మహిళా రైతులందరూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకొని ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల ద్వారా లాభసాటి వ్యవసాయ ఉత్పత్తులను పొందడమే కాకుండా ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు మార్కెట్ ధరలను పొందే అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. జీడి ,కొబ్బరి రైతులతో పాటు చిరుధాన్యాలను, పప్పు ధాన్యాలు, నూనె గింజలను పండిస్తున్న చిన్న సన్న కారు రైతులు తప్పనిసరిగా ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యులుగా చేరాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య కోశాధికారి మెట్ట శారద, కార్యదర్శి శైలజ, అకౌంటెంట్లు కళ్యాణి, కృష్ణకుమారి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారాం, క్లస్టర్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో బ్యాంకు గ్యారంటీలు కట్టి ధాన్యం కొనుగోలు చేయండి

**-ఆర్డీవో కృష్ణమూర్తి**

**మెళియాపుట్టి, డిసెంబరు 10(వార్త):** మిల్లర్లు అందరూ సకాలంలో బ్యాంకు గ్యారంటీలను కట్టి రైతుల వద్దనున్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి అన్నారు. బుధవారం నాడు చాపలలో నున్న రైస్ మిల్లును సందర్శించి మిల్లర్లతో మాట్లాడారు. ఇక్కడ బ్యాంకు గ్యారంటీలు లేకపోవడం వల్ల రైతులు వేరువేరు ప్రాంతాలకు వెళ్లి వేయ ప్రయాసలకు లోనై ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఇక్కడ మిల్లర్లు అందరూ సకాలంలో బ్యాంకు గ్యారంటీలు కట్టి రైతుల వద్దనున్న ధాన్యాన్ని కొనుగోలు జరిగేలా చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అంతకుముందు అంతకుముందు ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్మాణ ప్రక్రియకి సంబంధించి చీపురుపల్లి, దాసుపురం, సవర చీపురుపల్లి తదితర గ్రామాలను సందర్శించారు అలాగే అప్రోచ్ రోడ్డు నిర్మాణం జరగనున్న స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణమూర్తి తో పాటు తహసిల్దార్ పాపారావు సీనియర్ సహాయకులు ఎస్విజే మోహన్ రావు, మిల్లర్లు, ఆర్ఐ, వీఆర్వోలు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## అనాథలు, వృద్ధులు, వికలాంగులకు వితరణ



**ఆమదాలవలస, డిసెంబరు 10(వార్త):** ఆమదాలవలసలోని కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూజారిపేట వాస్తవ్యులు చిగురుపల్లి వెంకటేష్ (చిన్నా), నవ్య దంపతులు తమ కుమార్తె ధనిష్క పుట్టినరోజు సందర్భంగా 40 మంది అనాథలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో సువ్వారి రవిబాబు, బైరి రాము, లింగిబేరి ఆనంద్, బొడ్డేపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు



**మందస, డిసెంబరు 10(వార్త):** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని శాతవాహన కళాశాల పరిపాలనాధికారి బి.శివ, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి బత్తిని శాంతారావు అన్నారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన నారాయణపురంలో శాతవాహన కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, పెద్దవి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఏఓ బి.శివ, ప్రిన్సిపాల్ ఎం. భాస్కరరావు, మాజీ సర్పంచ్ బి.దామోదరరావు, కార్యదర్శి కె.కూర్మారావు, డి.నవీన్, కె.ప్రకాష్, వలంటీర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భోజన పథకం అమలుపై ఎంపీడీవో సంతృప్తి



**జలుమూరు, డిసెంబరు 10 (వార్త):** కరకవలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో చిన్నమ్మడు బుధవారం పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న వెంటనే విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించిన ఆమె, భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏజెన్సీ సభ్యులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మాత్రమే భోజనం అందించాలని స్పష్టం చేశారు. పథకం సక్రమంగా అమలైతే విద్యార్థుల ఆరోగ్యంతో పాటు విద్యా పురోగతి మరింత మెరుగుపడుతుందని ఎంపీడీవో చిన్నమ్మడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయ తాత్కాలిక భవనం పరిశీలన

**పలాస, డిసెంబరు 10 (వార్త):** పలాసలో కేంద్రీయ విద్యాలయ తరగతులు ప్రారంభించేందుకు కేంద్ర బృందం జిల్లాకు బుధవారం చేరుకుంది. వీరితో కలిసి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తాత్కాలిక భవనమైన పలాస రైల్వే పాఠశాలను బృందం సభ్యులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతానికి ఏప్రిల్ 2026 నుంచి తాత్కాలిక భవనంలో కేంద్రీయ విద్యాలయ తరగతులు ప్రారంభమవుతాయని, మరో రెండేళ్లలో కేంద్రీయ విద్యాలయ నూతన భవనం నిర్మాణానికి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పలాసలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు కృషి చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఈసందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం, టిడిపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మడపాం టోల్ ప్లాజా వద్ద గంజాయి అక్రమ రవాణా గుట్టురట్టు



**నరసన్నపేట, డిసెంబరు 10 (వార్త):** నరసన్నపేట పరిధిలో మంగళవారం రాత్రి మడపాం హైవే టోల్ ప్లాజా వద్ద పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

పోలీస్ తనిఖీల్లో తెలంగాణకు చెందిన శివకుమార్, ఆషారాణి దాస్ వద్ద 9 కేజీల 410 గ్రాముల గంజాయి లభ్యమైంది. అలాగే అనంతపురానికి చెందిన మాలిక్ వద్ద కేజీ 40 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీనివాసరావు బుధవారం మీడియాకు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపడుతున్నామని, మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని సీఐ స్పష్టం చేశారు. అక్రమ రవాణాలో పాల్పడేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

### -మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయం
### -పలాస ఎంఎల్ఏ గౌతు శిరీష



**మందస, డిసెంబరు 10(వార్త):** గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయమని పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు. మందస మండలంలోని గిరిజన గ్రామాలైన చీపి బీటీ రోడ్డు నుండి బుడంబో బ్రిడ్జి, దాలసరి బీటీ రోడ్డు నుండి బుడంబో బ్రిడ్జి ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శిరీషా మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉండేవారని, ప్రతీ వర్షాకాల సీజన్ మూడు, నాలుగు రోజులు పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుండేదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా చాలా ఇబ్బంది పడే సందర్భాలు ఉన్నాయని, అయితే గడచిన సాధారణ ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మారుమూల గిరిజన గ్రామాలకు వచ్చినప్పుడు గిరిజనులు ఈ సమస్యను తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మందస మండలం చీపి బీటి రోడ్డు నుండి బుడంభో బ్రిడ్జికు రూ.60 లక్షలు, దాళసరి బీటి రోడ్డు నుండి బుడంభో బ్రిడ్జికు రూ.60 లక్షలు మొత్తం కోటి 20లక్షల రూపాయలతో ఐటీడీఏ నిధులను మంజూరు చేయించి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని, ముమ్మందు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. పీఎం జన్మన్ పథకం కింద గిరిజనుల కోసం ప్రత్యేక వసతులతో కూడిన పాఠశాల ను ఇప్పటికే డబార్సింగి వద్ద నిర్మిస్తున్నామని, ఒక నెల రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. పలాస మండలం దానగోరలో కూడా మరో గిరిజన పాఠశాలకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, సాలిన మాధవరావు, తమిరి భాస్కరరావు, దుంకురు తిరుపతి, ముంజెటి చంద్రశేఖర్, ఎం.నవీన్ కుమార్ యాదవ్, కర్రయ్య, మెట్ట మహేష్, లచ్చయ్య, లొడగల కామేష్, గురిటి సూర్యనారాయణ, సవర రాంబాబు, జనసేన నాయకులు సంతోష్ పండా, మజ్జి భాస్కర్, ఐటీడీఏ డీఈఈ, జేఈఈ, ఇతర నాయకులు, కార్యకర్తలు, స్థానిక గిరిజనలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాసనసభ్యురాలు శిరీషకు ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ శిరీషా మధ్య, పిడిమందస, వీరభద్ర గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించారు.

## ప్రసాద్ రెడ్డి సేవలు ఆదర్శం



**ఇచ్ఛాపురం, డిసెంబరు 10(వార్త):** ఇచ్ఛాపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వి కే పేట మెయిన్ బ్రాంచ్ లో లోకల్ సెక్రటరీ గా పని చేస్తున్న కాతిల ప్రసాద్ రెడ్డి (ప్రసన్న) సేవలు ఆదర్శం అని చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన ను ఘనంగా సన్మానించారు. పంజా వీధి బ్రాంచ్ కి బదిలీ పై వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ సుష్మా బన్వాల్, క్యాష్ ఆఫీసర్ గౌరీ శంకర్, పిట్ట శంకర్ రెడ్డి, పావని, సాయి సింధు, బాబూరావు,లీలా ప్రసాద్, మురళి మోహన్, నారాయణ రెడ్డి, సుమతి, కమల తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి



**పలాస, డిసెంబరు 10(వార్త):** నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఒకటవ వార్డు మొగిలిపాడు కుమ్మరి వీధిలో మున్సిపల్ జనరల్ ఫండ్ ఐదు లక్షల రూపాయలుతో కుమ్మర వీధిలో సిసి డ్రైన్, సిసి రోడ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కుమ్మర వీధిలో ఒక సీసీ కాలువ నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అభివృద్ధి పనులన్నీ కూడా నాణ్యత పాటించమని ఏ ఈ కిరణ్ కుమార్ ఇమ్యూనిటీ సెక్రెటరీ కాంట్రాక్టర్ మూల కృష్ణారావుని ఆదేశించారు.

## మాధవ్‌ను కలిసిన పలాస బీజేపీ నేతలు



**పలాస, డిసెంబరు 10(వార్త):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుల మాధవన్ తో పలాస బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ విశాఖపట్నంలో అటల్-మోడీ సుపరిపాలన యాత్ర లో భాగంగా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశము చేసారు. విశాఖపట్టణం పార్టీ కార్యాలయంలో మూడు జిల్లాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన ఓబిసి మోర్చా శ్రీకాకుళం అధ్యక్షులు లక్కోజు ధర్మారావు రాష్ట్ర అధ్యక్షుల ను కలుసుకొని ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అటల్-మోడీ సుపరిపాలన యాత్రను నాశక్తి మేర పాల్గొని విజయవంతం చేస్తానని చెప్పారు. జిల్లాలో ఓబీసీ మోర్చా ను పటిష్టంగా తయారు చేస్తానని తెలియజేశారు. ఈయనతో పాటు మురళీమోహన్ దొర, ముఖ్య బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్‌సి పురం విద్యార్థుల ప్రతిభ



**సోంపేట, డిసెంబరు 10 (వార్త):** బేసి రామచంద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నియోజకవర్గస్థాయి గ్రిక్స్ పోటీలలో ప్రతిభ సాధించారు. జూనియర్స్ విభాగంలో లాంగ్ జంప్ అలాగే 800 మీటర్లు మరియు 1500 మీటర్ల రన్నింగ్ పోటీలలో ప్రథమ స్థానాల్లో కే గణేష్ తొమ్మిదో తరగతి విద్యార్థి నిలిచి విజయం సాధించాడు. 1500 మీటర్ల రన్నింగ్ పోటీల్లో హరీష్ మహంతి ద్వితీయ స్థానంలో నిలిచాడు. జూనియర్ బాలికల విభాగంలో 800 మీటర్లలో రుతు మహంతి ద్వితీయ స్థానంలో నిలిచింది. రిలే లో ద్వితీయ స్థానాన్ని గణేష్ హరీష్ కృష్ణమూర్తి వేణు కైవసం చేసుకున్నారు. బిఆర్సి పురం పాఠశాలకు స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ బహుకరించారు. శిక్షణ ఇచ్చిన టీచర్ సత్యవతి అలాగే విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

## జేసీ ఫర్మాన్ ఆకస్మిక తనిఖీ

**గార, డిసెంబర్ 10 (వార్త):** జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ బుధవారం గార మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. తొలుత శ్రీకూర్మం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమలు జరుగుతున్న ట్రక్ షీట్ జనరేషన్ విధానాన్ని పరిశీలించి, రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీకూర్మంలోని సాయి శ్రీనివాస మోడ్రన్ రైస్ మిల్లును, బరాటం రామశేషు ట్రేడర్స్ ఎరువుల దుకాణం మూసివేసి ఉండటంపై జేసీ ప్రశ్నించారు.

## పోరాటయోధుడు నర్తు సీతారాం కన్నుమూత

### -ఉద్దానం సమస్యలపై రాజీలేని పోరాటం
### -సాహిత్యకారునిగా, రచయితగా, గాయకునిగా రాణింపు
### -కిడ్నీ సమస్యపై చివరి వరకు యుద్ధం అదే కిడ్నీ వ్యాధితో మరణం
### -జనుల సమస్యలపై జనశక్తితో తిరుగుబాటు
### -కన్నీరైన ఉద్దానం ప్రజలు అంత్యక్రియలకు హాజరైన ప్రజాసంఘాలు
### -ఎర్రజెండాలతో ఘనంగా నివాళులు



**మందస, డిసెంబరు 10(వార్త):** ఉద్దానం ఓ పోరాటవీరుడుని కోల్పోయింది.. సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన ఆ వీరుడు ఇక లేడన్న వార్త ఉద్దానం జీర్ణించుకోలేకపోతోంది.. ప్రజాగళం మూగబోయింది.. అలుపెరగని పోరాటం చేసిన ఆ వీరుడు కన్నుమూశాడు. ఏ సమస్య(కిడ్నీ)పై ఆయన పోరాటం చేశారో.. అదే సమస్య ఆయనను బలి తీసుకుంది.. ఛలించని మనస్తత్వం ఆయనిది.. సమస్యలపై ప్రణాళికాబద్ధంగా పోరాడే ధీరుడు ఆయన. పోరాటాలకు పుట్టిల్లైన ఉద్దానం నుంచి వచ్చిన ఆ పోరాటవీరుడు మరణించడంతో ఉద్దానంవాసులు కన్నీటి పర్యవంతమవుతున్నారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన లొహరిబంద పంచాయతీ గొల్లలపాలెం గ్రామానికి చెందిన నర్తు సీతారాం.. అనే పేరు అందరికీ సుపరిచితమే.. ఉద్దానంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వీరుడుగా ఆయనకు గుర్తింపు ఉంది. ఈ ప్రాంతంలోని సమస్యలపై ఓ వైపు నక్సలైట్లు పోరాటం చేస్తుండగా.. మరో వైపు జనశక్తి కూడా పోరాటం కొనసాగిస్తుండేది. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో జనశక్తికి పట్టుండేది. పోతనపల్లి అప్పలస్వామి అలియాస్ కుమారన్న ఆధ్వర్యంలో జనశక్తిలో సీతారాం పని చేశారు. చిన్నప్పటి నుంచే సమస్యలపై పోరాటం అలవాటు చేసుకున్న సీతారాం రచయితగా, గాయకునిగా.. సాహిత్యవేత్తగా ఎంతగానో రాణించారు. జనశక్తి దళంలో కుమారన్న కమాండర్ గా ఉన్నప్పుడు ఆయనతో సాన్నిహిత్యం ఏర్పాటు చేసుకుని, జయక్క తదితర విప్లవనాయకులతో పని చేశారు. నూతన సమాజ నిర్మాణానికై ఆయన ఎంతగానో కృషి చేశారు. భూస్వాముల అరాచకాలు, ఆధిపత్యంపై ప్రశ్నించేవారు. ఉద్దానాన్ని పట్టి పీడిస్తున్న కిడ్నీ మహమ్మారి సమస్యపై పాలకులను ప్రశ్నించేవారు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్యపై ప్రజా సంఘాలతో కలిసి.. యుద్ధమే చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ.. 56 ఏళ్ల వయస్సుకే ఆయన మరణించారు. ఉద్దానాన్ని కబలిస్తున్న కిడ్నీ వ్యాధికి బలయ్యారు. కొన్ని ఏళ్లుగా కిడ్నీవ్యాధితో బాధ పడుతున్న ఆయన బుధవారం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో హుటాహుటిన హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స పొందుతూ సీతారాం తుదిశ్వాస విడిచారు. చివరి వరకు రైతు కూలీ సంఘం నేతగా ప్రజా సమస్యలపై పోరాటం చేసిన సీతారాం ఇక లేరన్న విషయం తెలిసిన వెంటనే సీపీఐ ఎంఎల్ జనశక్తి జిల్లా నాయకుడు కోనేరు రమేష్, న్యూడెమొక్రసీ నాయకురాలు పోతనపల్లి కుసుమ, ఐప్వా నాయకురాలు కొనారి ఈశ్వరమ్మ, స్త్రీవిముక్తి సంఘం జిల్లా నాయకురాలు కోనేరు మంజుల, ప్రగతి శీల యువజన నాయకుడు సార జగన్, రైతు కూలీ సంఘం మామిడి భీమారావు , మామిడి కోదండరావు తదితరులు నివాళు లర్పించి, ఆయన కుటుంబానికి సంతాపం తెలిపారు. కామ్రేడ్ సీతారాం మృత దేహానికి ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు. జోహార్ సీతారాం.. అమర్ రహే సీతారాం అంటూ నినదించారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా నాయకత్వంలో జిల్లా కమిటీ సభ్యుడుగా అనేక పోరాటాలు,,ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగారని.. సీతారాం అమరుడు కావడంతో శ్రీకాకుళం జిల్లా ఉద్యమానికి రైతు కూలీ సంఘం ఉద్యమానికి తీరని నష్టదాయకమన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పోరాడుతూ రైతుకూలీ సంఘానికి జిల్లాలో బలపడటానికి ఎంతో కృషి చేశారన్నారు. సీతారాములు అమరుడు కావడం బాధాకారమని, ఆయన కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ తరపున సానుభూతి తెలియజేసింది. సీతారాం నిరంతరం శ్రీకాకుళ ఉద్యమానికి ఎంతో కృషి చేశారని, ఆయనకు విప్లవ జోహార్లు తెలియజేసింది.. సీతారాంకు భార్య హిమావతి, ఇద్దరు కుమారులు ప్రశాంత్, శ్రీకాంత్ ఉన్నారు.

## గ్రామీణ రహదారిద్ర్యం వీడేదెన్నడు?

### -సారవకోట మండలంలో శిథిలమైన రహదారులు
### -పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**సారవకోట, డిసెంబరు 10(వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక



వసతిగా ఉండాల్సిన రహదారులు శిథిలావస్థకు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సారవకోట మండలంలో కిన్నెరవాడ, కిడిమి రామచంద్రాపురం సహా పలు గ్రామాల్లో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా మారి, ప్రయాణం కూడా కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ కనీసం స్పందించడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాకాలంలో గుంతలు, బురదతో రహదారులు ప్రమాదకరంగా మారుతుండగా, విద్యార్థులు, వృద్ధులు, రోగులు మరింత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాలకు సరైన రహదారి లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు కూడా లోపలికి రావడం కష్టంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి మాటల్లోనే మిగిలిపోతుందని, వాస్తవంగా మాత్రం గ్రామీణ రహదారులపై పాలకులకు పట్టింపు లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యమైన రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామీణ అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని, లేకుంటే తమ సమస్యలను మరింతగా ఉద్యమ రూపంలో తీసుకెళ్లాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

## గిట్టుబాటు ధరలు ఇవ్వకుంటే ఉద్యమిస్తాం : సీపీఐ

### -కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

**శ్రీకాకుళం, డిసెంబర్ 10 (వార్త):** జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోతే రైతుల పోరాటం అనివార్యమని హెచ్చరించారు. రైతులకు న్యాయం చేయడంలో విఫలమైతే కూటమి ప్రభుత్వం పతనం తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకు అవసరమైన 6 కోట్ల 70 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆచరణలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. కనీసం గోనె సంచులు సరఫరా చేయడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతుల ఉసురు తగిలే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన అన్నారు. తేమ శాతం, ధాన్యం రంగు మారిందనే కారణాలతో పాటు తాలు, తప్పలు ఉన్నాయంటూ అనేక నిబంధనలు పెట్టి కొనుగోళ్లు నిలిపివేస్తున్నారని, పంటను ఆరబెట్టుకునేందుకు పట్టాలు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు, రైతు సేవ కేంద్రాలు, రవాణా ఇన్‌చార్జీలు, కస్టోడియన్ అధికారులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దళారుల వైపు నెట్టేస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా 75 కేజీల ధాన్యం బస్తాను రూ.1200కి అమ్ముకోవాల్సి వచ్చి రైతులు ఒక్కో బస్తాపై రూ.400 నుంచి రూ.500 వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ధాన్యంతో పాటు పత్తి కొనుగోళ్లలో పీఎం యాప్, సీఎం యాప్‌ల పేరుతో రైతులకు అనవసర ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 2.50 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగు జరిగిందని, దాదాపు 13 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అధికారుల అంచనా ఉన్నప్పటికీ, మద్దతు ధర క్వింటాలకు రూ.2400 ఉండగా వ్యాపారులు మార్కెట్‌లో రూ.1600-1700కే కొనుగోలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు ఆక్వా రైతుల పరిస్థితి కూడా దయనీయంగా మారిందని, ఎగుమతి%-%దిగుమతి విధానాలు స్వదేశీ రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని చెప్పారు. రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి, రైతుల కుటుంబాలు కుదేలు అవుతున్నాయని, ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం, మొక్కజొన్న, పత్తి తదితర పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌తో కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకం, బ్యాంకు రుణాలు సహా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో నష్టపోతున్న అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, సంతోష్, హరికృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే.సాయికుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పోలాకిలో గ్రిగ్స్ పోటీల ప్రారంభం



**పోలాకి, డిసెంబరు 10(వార్త):** నరసన్నపేట నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలు రేపటి నుంచి రెండు రోజుల పాటు పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పిహెచ్ఎస్)లో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండల స్థాయి గ్రిగ్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బుధవారం మబగాం జెడ్పిహెచ్ఎస్‌లో నిర్వాహక సన్నాహక సమావేశం నిర్వహించారు. పోలాకి మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పోటీల నిర్వహణపై పలు కీలక అంశాలపై చర్చించారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రి, తాగునీరు, భోజన వసతి, వైద్య సౌకర్యాలు తదితర అన్ని సదుపాయాలను సమగ్రంగా కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. పోటీలు ప్రశాంతంగా, సక్రమంగా సాగేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంఈఓ సూచించారు. ఈ గ్రిగ్స్ ఆటల పోటీలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులను గుర్తించేందుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

## రైతులకు పశు అభివృద్ధిపై శిక్షణ



**సారవకోట, డిసెంబరు 10(వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు పశు అభివృద్ధిపై అవగాహన పెంచేందుకు విస్తృతంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) మంచు కరుణాకర్ సూచించారు. బుధవారం సారవకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల్లో ఆడ దూడల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని, దీని ద్వారా పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని ఆయన తెలిపారు. పశుపోషణలో శాస్త్రీయ పద్ధతులు, ఆరోగ్య సంరక్షణ, పోషణ అంశాలపై రైతులకు సరైన శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. రైతుల ఆదాయం పెంపే లక్ష్యంగా పశు సంవర్ధక శాఖ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పశు వైద్యులు కిషోర్, రాజశేఖర్‌తో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గోపాలపెంటలో జీఎఫ్ఎల్ఎన్ ప్రక్రియ పరిశీలన



**నరసన్నపేట, డిసెంబరు 10(వార్త):** విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న జీఎఫ్ఎల్ఎన్ (%+ఖీూచీ%) ప్రక్రియ తీరును పరిశీలించేందుకు మండల విద్యాధికారి (ఎంఈఓ) ఉప్పాడ శాంతారావు బుధవారం నరసన్నపేట పట్టణంలోని గోపాలపెంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జీఎఫ్ఎల్ఎన్ ప్రక్రియ అమలు విధానంపై ఉపాధ్యాయులతో మాట్లాడిన ఆయన, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అంచనా వేయడంతో పాటు వారి వ్యక్తిగత, అకడమిక్ వివరాలను కూడా పూర్తిస్థాయిలో నమోదు చేయవచ్చని తెలిపారు. విద్యా ప్రమాణాల మెరుగుదలలో జీఎఫ్ఎల్ఎన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. తనిఖీ సమయంలో పాఠశాలలోని రికార్డులు, విద్యార్థుల వివరాల నమోదు విధానాన్ని పరిశీలించిన ఎంఈఓ, ప్రక్రియను మరింత సమర్థంగా అమలు చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు గోపి పాల్గొన్నారు.

## నేడు నవోదయ ఆరో తరగతి మోడల్ పరీక్ష



**జలుమూరు, డిసెంబరు 10(వార్త):** జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో రేపు మోడల్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయుడు మెండ రామారావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, జలుమూరు మోడల్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఈ మోడల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. నవోదయ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మోడల్ పరీక్షల ద్వారా విద్యార్థులకు పరీక్ష విధానం, ప్రశ్నాపత్రం తీరు పట్ల అవగాహన పెరుగుతుందని, ఆత్మవిశ్వాసంతో అసలు పరీక్షను ఎదుర్కొనేందుకు ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సహకరించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, విద్యార్థులు సమయానికి హాజరై పరీక్షను విజయవంతంగా రాయాలని పాఠశాల వర్గాలు సూచించాయి.

## 31 నుంచి సిఐటియు మహాసభలు

**పలాస, డిసెంబరు 10 (వార్త):** విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు సీఐటీయూ అఖిల భారత మహాసభల విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి పిలుపునిచ్చారు. కాశీబుగ్గలో సిఐటియు మహాసభల పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు, ప్రజా సమస్యలపై ప్రస్తావించడం జరుగుతుందన్నారు. సిఐటియు మహాసభలకు యూనియన్ నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు అప్పలనరసమ్మ, ఆర్ అరుణ,తులసి,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## వ్యవసాయ డీలర్లు రికార్డులు నిర్వహించాలి

**ఇచ్ఛాపురం, డిసెంబరు 10(వార్త):** ఇచ్ఛాపురం మండలంలో వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటు పరిస్థితులను పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లు రామారావు(పలాస) , భవానీ శంకర్ (సోంపేట) లు పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని పి ఏ సి ఎస్ అవుట్‌లెట్లు లు ప్రైవేట్ డీలర్ షాపుల సందర్శించి, స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రికార్డులు, ఎరువులు%-%విత్తనాల నాణ్యత మరియు అందుబాటు వివరాలను సమగ్రముగా పరిశీలించారు. పర్యటనలో వ్యవసాయ అధికారి అజయ్ కుమార్ పాల్గొని సంబంధిత దుకాణాల బాధ్యులకు అవసరమైన సూచనలు అందించారు. రైతులకు సమయానుకూలంగా నాణ్యమైన ఇన్‌పుట్లు అంది విధంగా నిరంతర పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ అధ్యక్షుడు పేదిని బాబ్జి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



**ఇచ్ఛాపురం, డిసెంబరు 10(వార్త):** ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి గ్రామానికి చెందిన కరిరెడ్డి హరి కి 4,77,247 రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు ను ఎంఎల్‌సి బి అశోక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దక్షత ఢిల్లీ రావు , ఏపి రాష్ట్ర ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ డి కామేశ్వరరావు, ఏపి రాష్ట్ర ప్రభుత్వ రెడ్డి క కార్పొరేషన్ చైర్మన్ కె శంకరరెడ్డి,పెదిని దుర్యోధనరెడ్డి,పరపటి పరశురామ్ రెడ్డి, బోర రాజేంద్ర ప్రసాద్, కె.తులసయ్యరెడ్డి , చిరంజీవులు, నసపల కామేష్ పాల్గొన్నారు.

## పథకాల్లో మహిళలకే పెద్దపీట : శిరీష



**పలాస, డిసెంబరు 10(వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయములో మెప్మా ఆహ్వానం మేరకు ఆధ్వర్యంలో జరిగే డీఎల్‌ఎఫ్ జనరల్ బాడీ మీటింగ్ సమావేశమునకు ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పథకాలు అయినా మహిళలకే పెద్దపీట వేస్తున్నారని మహిళలు పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎనలేని ప్రేమ ఉందని అన్నారు. ఒక కుటుంబంలో మహిళను విద్యావంతురాలు చేయడం వల్ల ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని తద్వారా ఆ గ్రామం, ఆ రాష్ట్రం, ఆ దేశం మెరుగుపడుతుందని అన్నారు. అలాంటి ఆదినాయక నాయకత్వంలో ఎమ్మెల్యేగా పనిచేయడం సంతృప్తిగా ఉందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలు నిర్విఘ్నంగా నెరవేరడం తన ఒక్కరి గొప్పతనం కాదని, తన తండ్రి హయాంలో ఉన్నటువంటి నాయకుల వెన్నుదన్ను నియోజకవర్గంలో సుపరిపాలనను అందించడంలో సహాయపడినది అన్నారు. సంక్షేమం అభివృద్ధి అనేవి ఒక బండికి ఉండే రెండు చక్రాలు లాంటివని ఏ చక్రం లేకపోయినా సరిగ్గా బండి ముందుకు కదలదని అదేవిధంగా రెండిట్లో సంక్షేమం గాని లేదా అభివృద్ధి గాని ఏ ఒకటి తక్కువైనా అభివృద్ధి పూర్తిస్థాయిలో ఉండదని, ఈ రెండిటిని సమపాళ్లలో నడిపించే ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు.

## 11, 12వ తేదీల్లో పలాస నియోజకవర్గ అంతర పాఠశాలల బాల, బాలికల ఆటల పోటీలు



**పలాస, డిసెంబరు 10 (వార్త):** నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ఆవరణలో ఈనెల 11వ,12వ తేదీల్లో నియోజవర్గ బాల బాలికల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని నగరపల్లి పాఠశాలప్రధానోపాధ్యాయులు టి. హేమరావు తెలిపారు. క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని నియోజకవర్గంలోని ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులకు తెలియజేస్తూడిసెంబర్ 11, 12వ తేదీలలో నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 76వ పలాస నియోజకవర్గ అంతర పాఠశాలల బాలబాలికల ఆటల పోటీలు జరుగుతాయని చెప్పారు.11వ తేదీ నాడు (గురువారం) బాలికలకు కబడ్డీ, వాలీబాల్, కోకో, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, బాలురకు అథ్లెటిక్స్ సీనియర్, జూనియర్ విభాగంలో 12వ తేదీ నాడు (శుక్రవారం) బాలురకు గేమ్స్ మరియు బాలికలకు అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్ కు నమోదు చేసుకోని వాళ్ళు మీ ఎమ్మెస్వోలకు గురువారం లోగా మీపాఠశాల వారీగా వివరాలు తెలియజేసుకోగలరని, గేమ్స్ రోజు ఏ ఒక్కరిని అప్పటికప్పుడు నమోదుకు అవకాశం లేదని, ఈ విషయాన్ని వ్యాయామ ఉపాధ్యాయులందరూ గమనించగలరని, వ్యాయామ ఉపాధ్యాయులు పి. గజేంద్ర, జే. నారాయణ తెలిపారు.

## క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు



**మందస, డిసెంబరు 10(వార్త):** క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందర్ సాల్మన్ అన్నారు. మందస మండలంలోని సొండిపూడి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో ప్రధానోపాధ్యాయుడు సుందర్ సాల్మన్ చేతుల మీదుగా బాల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాల్ బ్యాడ్మిన్టన్ క్రీడకు తిరిగి పూర్వ వైభవం రావాలన్నారు. ప్రతీ పాఠశాలలో దీనిని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. గేమ్ రూల్స్ ను విద్యార్థులకు పాఠశాల పీడీ ఎస్.విజయ్ వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**నరసన్నపేట, డిసెంబరు 10(వార్త):** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల ప్రకటనతో ప్రపంచ ప్రజలందరికీ సమానత్వ భావన ఏర్పడిందని తెలిపారు. మానవులందరికీ స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించే హక్కు, మత స్వేచ్ఛతో పాటు అనేక మౌలిక హక్కులు ఐక్యరాజ్య సమితి చార్టర్‌లో పొందుపరిచినట్లు వివరించారు. మానవ హక్కుల విలువలను యువత ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్‌తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొని మానవ హక్కుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకున్నారు.



# అమ్మకానికి ఆంధ్రప్రదేశ్

**-ఇదే చంద్రబాబు ఎజెండా**

**-పేదలకు వైద్యం.. వైద్య విద్య దూరం చేయడమే.. పీపీపీ విధానం**

**- రాష్ట్ర మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు**

**పలాస, డిసెంబరు 10(వార్త):**కూటమి ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు కంటే చాలా వేగంగా అమ్మకానికి ఆంధ్రప్రదేశ్ అనే పథకం శరవేగంతో అమలు చేసే భాగంలో ప్రభుత్వ భాగస్వామ్యం కలిగిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కంకణం కొట్టుకుని పని చేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి, వైయస్ఆర్సిపి డాక్టర్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సిదిరి అప్పలరాజు ఆరోపణ వ్యక్తం చేశారు. బుధవారం పలాస లోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయమైన ప్రగతి భవన్ వద్ద ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి అధిష్టానం పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ పత్రాలను జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయానికి వాహనంతో తరలించే కార్యక్రమానికి డాక్టర్ అప్పలరాజు హాజరై జెండా ఊపారు. ఈ సందర్భంగా పలాస నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం వ్యాపార మైతే పేద, మధ్యతరగతి ప్రజలకు తీరని నష్టమని,ప్రభుత్వ సొమ్ముతో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడమే పీపీపీ విధానమని, ప్రభుత్వ సొమ్ముతో ప్రైవేట్ వ్యక్తులకు దోచి పెట్టేందుకు పథకం రూపొందించినట్లు డాక్టర్ అప్పలరాజు ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు వరకు రాష్ట్రంలో 12 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవన్నారు. అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏకంగా 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి తీసుకువచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను, అలాగే పేదలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఆశయంతో వైయస్ జగన్ ఆనాడు 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. అందులో భాగంగా కొన్ని కళాశాలలు పూర్తికాగా , మరికొన్ని వివిధ దశలో ఉన్నాయన్నారు. ఆ కళాశాలలకు కేవలం రూ. 8000 కోట్లు ఖర్చు చేస్తే పూర్తయి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుస్తాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం కేవలం ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మించలేదా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఇదివరకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని, అయితే తన హయంలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కళాశాలను అయినా రాష్ట్రానికి మంజూరు చేయించారా? అని డాక్టర్ అప్పలరాజు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని, వారి బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాలలను బహుమతిగా ఇచ్చారని, వాటిని చంద్రబాబు తమ సొత్తు అన్నట్లుగా అస్మదీయులకు దానం చేస్తున్నాడని మండిపడ్డారు. వైయస్ జగన్ ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా, పేద తల్లుల పిల్లలు డాక్టర్లుగా ఎదిగేందుకు రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేయించడమే కాక, కరోనా దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటూనే రాష్ట్రంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి చేయించగలిగారని, అందులో మూడు మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయని, మరో రెండు కళాశాలలు ఎన్నికల కోడ్ వలన ప్రారంభించలేకపోయారని, మిగిలిన పది కళాశాలలు వివిధ స్థాయిల్లో పురోభివృద్ధిలో ఉన్నాయన్నారు. ఆయా మెడికల్ కాలేజ్ లలో ఏటా దాదాపు 20, 250 మంది పేద విద్యార్థులు వైద్యులుగా ఎదిగి రాష్ట్రంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి బృహత్తర ఆలోచన చేశారని అన్నారు. అటువంటి పరిస్థితులను చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కాలేజీలకు మంజూరైన మెడికల్ సీట్లను తమకు వద్దని వెనక్కి పంపించారన్నారు. ఆ కాలేజీల్లో వైద్యులుగా ఎదగవలసిన 5000 మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని డాక్టర్ అప్పలరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇండిగో విమానాల రద్దు వ్యవహారం వల్లే రేపు వైద్య కళాశాలలు ప్రైవేటీకరిస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పవని, ఇండిగో విమానాల రద్దు వ్యవహారం దీనికి నిదర్శనం అన్నారు.పీపీపీ విధానం ద్వారా పేదవాడికి వైద్య%శీ%, పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయడమేనని దుయ్యబట్టారు. ఈ వేళ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కాక రేపో మాపో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు మొత్తం ప్రైవేటీకరించబడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు కూడా మోసగించే ప్రక్రియలో భాగంగా సాగునీటి వనరులు కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం జరుగుతుందని, అన్నదాతలు ప్రైవేట్ వ్యక్తులు దగ్గర నుంచి నీరు అడుక్కునే పరిస్థితి దాపురించడం ఖాయమన్నారు. ఇండిగో విమానాల రద్దు వ్యవహారంలో ఆ శాఖ పౌర విమానాల శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కార్పొరేట్ శక్తులకు ఎలా లొంగిపోయి.. వ్యవహరించిన ప్రపంచవ్యాప్తంగా తెలిసిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేపాల్ దేశంలో సంక్షోభం సంభవించినప్పుడు అక్కడి భారతీయ పౌరులను మన దేశానికి విమానాల ద్వారా తరలించినప్పుడు చంద్రబాబు తన ఖాతాలో ఆ క్రెడిట్ వేసుకోవడానికి ప్రయత్నం చేసినప్పుడు, ఇండిగో విమానాల రద్దు విషయంలో ఆ వైఫల్యాలను కూడా చంద్రబాబు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎందుకు వేసుకోరని డాక్టర్ అప్పలరాజు విమర్శించారు. సీఎం చంద్రబాబు ఎన్నికలలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు కంటే కేవలం స్వప్రయోజనాల కోసమే మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, రేపో మాపో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సత్య ప్రసాద్ ను బలి పశువును చేసి బిజెపి వైఫల్యం అంటూ నింద వేసిన ఆశ్చర్యపోనక్కర్లేదు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేసేందుకు



తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి “ రచ్చబండ” పేరుతో గ్రామ గ్రామాన వైయస్సార్సీపీ శ్రేణులతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ పలాస నియోజకవర్గం లో యజ్ఞంలో కొనసాగిందని, ఉప్పెన లా సాగిన కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజల నుంచి అనూహ్యంగా స్పందన లభించిందని, త్వరలో కోటి సంతకాల పత్రులను రాష్ట్ర గవర్నర్ కి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందజేయడం జరుగుతుందని డాక్టర్ అప్పలరాజు స్పష్టం చేశారు. అనంతరం 50వేల సంతకాలతో కూడిన పత్రులను ఒక ప్రత్యేక వాహనంపై వైఎస్ఆర్సిపి జిల్లా కేంద్ర కార్యాలయానికి తరలించే క్రమంలో డాక్టర్ అప్పలరాజు జండా ఊపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నేత హనుమంతు వెంకట్రావు దొర, జడ్పీ వైస్ చైర్ పర్సన్ ప్రతినిధి పాలిన శ్రావణి శ్రీనివాస్, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగసాయి కృష్ణ యాదవ్, వైఎస్ఆర్సిపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, వజ్రపు కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి అగ్గున సూర్యారావు, బాలిగాం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సొర్ర ఢిల్లేశ్వర్ రావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నేత దుంపల లింగరాజు, పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ మాధవరావు, వైయస్సార్ ఉద్యాన వర్సిటీ పాలకమండలి మాజీ సభ్యులు బత్తిన లక్ష్మణ్, కౌన్సిలర్లు బెల్లాల శ్రీనివాస్, పిచ్చుకల అజయ్, సవర సోమేశు, దున్న నిర్మల సత్యం, వైఎస్ఆర్సిపి నేతలు తూముల సోమేశ్, మొదలవలస మన్మధరావు, గుజ్జు జోగారావు, తిరునగరి సవరయ్య మాస్టర్, చెరుకుపల్లి లక్ష్మణరావు, దల్లి జానకి రెడ్డి, సవర నీలకంఠం, బత్తిన లక్ష్మీనారాయణ, గు సిరి వెంకట్రావు యాదవ్, జుత్తు శంకర్, బగాధి హరికృష్ణ, కిర్రి రాజారావు, బత్తిన హేమేశ్వరరావు, బమ్మిడి ధర్మారావు, నర్తు వెంకటరమణ యాదవ్, మద్దిలి హరి నారాయణ యాదవ్, కొర్రాయి గోపి, దువ్వాడ రవి, పందిరి బైరాగి, బమ్మిడి సంతోష్, సురేష్ పాణిగ్రహి, నాగేశ్వర బృందావన్, బత్తిన కుమారి, సార దూర్వాసులు, సార హరికృష్ణ, యాళ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాగళం



**నరసన్నపేట, డిసెంబరు 10(వార్త):** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ‘కోటి సంతకాల సేకరణ’ ఉద్యమం శ్రీకాకుళం జిల్లాలో ఊపందుకుంది. ఈ ఉద్యమంలో భాగంగా నరసన్నపేట నియోజకవర్గం నుంచి మొత్తం 59,685 సంతకాలను సేకరించి ప్రజాగళాన్ని బలంగా వినిపించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పార్టీ జిల్లా పరిశీలకులు కుంభ రవి బాబుతో కలిసి నిరసన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు. సేకరించిన సంతకాల పత్రాలతో నిండిన బాక్సులను ముందుగా గాంధీ విగ్రహం, వైయస్సార్ విగ్రహాల వద్ద నిలిపి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కోటి సంతకాల పత్రాలను మీడియాకు చూపించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాక్సులలో భద్రపరచి వాహనంలో తరలించారు. ఈ క్రమంలో ధర్మాన కృష్ణదాస్ స్వయంగా ఆ వాహనాన్ని నడిపి, ప్రజాసమస్యలపై పార్టీకి ఉన్న నిబద్ధతను చాటారు. ఈ భారీ సంతకాల ర్యాలీ గవర్నర్ కు సమర్పించనున్న కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో కీలక ఘట్టంగా మారింది. డిసెంబర్ 15న జిల్లా కేంద్రాల నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి సంతకాల పత్రాలను తరలించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, ప్రజల భవిష్యత్తును ప్రభావితం చేసే ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 17న పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేశారు.

## మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం



**పలాస, డిసెంబరు 10 (వార్త):** ఆర్ ఆర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస మండలం ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్వాసితుల కాలనీలో సుమారు రూ. 7.66 కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు ఇచ్చిన కాలనీలలో మౌలిక వసతులను వైకాపా ప్రభుత్వం విస్మరించిందని, తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్ ఆర్ కాలనీలలో మౌలిక వసతులపై దృష్టి సారించామని తెలిపారు.ఆర్ ఆర్ కాలనీ సహా అన్ని కాలనీల్లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కాలనీలో సమస్యలేనివి, నివాసయోగ్యమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుపీరుకట్ల విఠల్, లోడగల కామేష్, కుతుమ లక్ష్మణ్, సవర రాంబాబు, గురిటి సూర్యనారాయణ, టిడిపి కార్యకర్తలు, ఆర్ ఆర్ కాలనీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు ..పుస్తకాల అందజేత



**సోంపేట, డిసెంబరు 10 (వార్త):** తీర గ్రామమైన రామయ్య పట్నం ఎంపీపీ స్కూల్లో బుధవారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు నిట్ట గోపాల్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందించారు. చక్కగా క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు నగిరి మోహన్ రావు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సమ న్యాయాన్ని ప్రతి ఒక్కరు పొందాలి

**పలాస, డిసెంబరు 10 (వార్త):** రాజ్యాంగంలోని ప్రతి పౌరుడు సమానత్వాన్ని సమన్యాయాన్ని పొందినప్పుడే న్యాయం జరుగుతుంది అని పలాస జూనియర్ జడ్జి యు మాధురి అన్నారు. రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం పలాస జూనియర్ కోర్టులో మండల న్యాయ సేవ సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి యు మాధురి ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ న్యాయవాదులతోను, కక్షిదారులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా సర్వభౌమాధికారం, లౌకికత్వం తోపాటు స్వేచ్ఛ స్వతంత్రములు అందరూ సమానంగా పొంది వారి జీవితాన్ని సుఖమయం చేసుకోవడానికి భారత రాజ్యాంగం న్యాయ వ్యవస్థ, న్యాయవాదులు కూడా సంయుక్తంగా వారి విధులు నిర్వహిస్తూ మానవ విలువలను, సహజ న్యాయాన్ని కాపాడుతూ ఉంటే హక్కులు అనుభవించడంలో సమానత్వాన్ని సమన్యాయాన్ని పొందుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు బికేఆర్ పట్నాయక్, సెక్రెటరీ బెండి. కాళిదాస్ జాయింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజు ఏపీపీ రమేష్, ఏజీపీ పిండి వెంకట్రావు, సీనియర్ న్యాయవాదులు హేమ కుమార్, ఎల్ చంద్రశేఖర రావు, శ్యామ్ సుందర్, ప్రభాకర్ రావు, బి రవికుమార్, వి రవి, మోహన్ రావు, దేవరాజ్, చిట్టిబాబు, నాగేశ్వరరావు కోర్ట్ కానిస్టేబుల్ శ్రీను, ధర్మారవు, సాను సాన్ వాజ్ రెడ్డి, సూపరడెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భూమాత రక్షణ కోసం గ్రామ కమిటీలు



**సోంపేట, డిసెంబర్ 10(వార్త):** ధర్తీ మాత బచావో అభియాన్ (భూమాత రక్షణ కార్యక్రమం) లో భాగంగా ముండల గ్రామ పంచాయతీ లో కమిటీ ఏర్పాటు కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించి భూమాత రక్షణ కార్యక్రమం కమిటీ ప్రతి గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసి కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం, కమిటీ విధులు గూర్చి కంచిలి మండలం వ్యవసాయ అధికారి కొంక్యాన సురేష్ వివరించారు.పంచాయతీలోని నిర్దిష్ట వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహానికి ఎరువులు అధికంగా అమ్ముడవుతున్నట్లు కమిటీ పర్యవేక్షించవచ్చు అని, వ్యవసాయేతర ఉపయోగం కోసం మళ్లింపు లేదా సరిహద్దు అక్రమ రవాణా విషయంలో జిల్లా,సబ్-డివిజన్ అధికారులకు తెలియజేయ వచ్చు అని, రైతులను వారి పొలాల నేల పరిస్థితులను మెరుగుపరచడా నికి రసాయన ఎరువులను వివేకవంతంగా ఉపయోగించమని కోరారు. రైతులకు పంపిణీ చేయబడిన మట్టి నమూన విశ్లేషణపత్రం లో సూచించిన ప్రాప్తికి నేలలోని సూక్ష్మ పోషకాల లోపాన్ని పరిష్కరించడం. నేల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన ఎరువులను మాత్రమే ఉపయోగించమని రైతులను ప్రేరేపించాలని కోరడం జరిగింది.నకిలీ ఎరువుల పంపిణీపై నిఘా ఉంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించడం జరిగింది. మట్టి నమూన విశ్లేషణ పత్రం లో సిఫార్సు చేసిన విధంగా విత్తిన పంట ఆధారంగా ఎరువుల సమతుల్య వినియోగం మరియు పోషక ఆధారిత ఎరువుల వాడకం గురించి వివరించారు. పంట వ్యర్థాలను కాల్చడం వలన వచ్చే నష్టాలు పంట వ్యర్థాలు ఉపయోగించుకోవడం వలన వచ్చే లాభాలు గూర్చి వివరించారు.అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రబి లో ఆరుతడి పంటలు వేయాలని సూచించారు.

## పాతపట్నంలో కోటి సంతకాల పత్రాల ప్రదర్శన

**- ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను విరమించుకోవాలి**

**- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

**ఎల్ఎన్ పేట/హిరమండలం, డిసెంబరు 10(వార్త):** కూటమి ప్రభుత్వంపై ప్రభుత్వ మెడికల్ కళాశాలలపై ప్రజల్లో ఎంత స్థాయిలో వ్యతిరేకత ఉందో రాష్ట్ర ప్రజలందరికీ పూర్తిగా అర్థమవుతోందని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ తలపెట్టిన రచ్చబండ - కోటి సంతకాల సేకరణకు అన్ని వర్గాల ప్రజల నుంచి వచ్చిన స్పందనే నిదర్శనమని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం పాతపట్నం వైకాపా కార్యాలయం వద్ద పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఐదు మండలాల ప్రజలు హాజరై కోటి సంతకాల సేకరణ పత్రాల వాహనంను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ సీతారాం మాట్లాడుతూ వెన్నుపోటు పొడవడంలో సిద్ధహస్తుడైన చంద్రబాబు చివరకు వైద్యానికి, వైద్య విద్యకు కూడా వెన్నుపోటు పొడుస్తున్నాడని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ వైద్యాన్ని పేదలకు సొంతం చేసిన వైయస్సార్ స్ఫూర్తితో వైయస్ జగన్ 17 మెడికల్ కళాశాలలు నిర్మించడం జరిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కేవలం ధనవంతుల పక్షం వహించి పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం మరియు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే ఈ నెల 15న జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించి విజయవాడ పార్టీ కార్యాలయానికి పత్రాలను పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ పేట, హిరమండలం, కొత్తూరు, మెళియాపుట్టి, పాతపట్నం మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546